# విజయదశమి వేడుకలు

- జమ్మి పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షల వెల్లువ
- ఇష్ట దైవాలకు పూజలు నిర్వహించిన భక్తులు
- రావణ దహనాల్లో పాల్గొన్న ప్రజలు

అమీర్‌పేట్: అమీర్‌పేట్‌లో బాలాజీ రాజస్థాన్ మండల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రామ, లక్ష్మణ అలంకరణలో ఉన్న చిన్నారులతో ఎమ్మెల్యే తలసాని, చిత్రంలో మాజీ కార్పొరేటన్ ఎన్.శేషుకుమారి తదితరులు

తుకారాంగేట్ పహాడి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో వేడుకల్లో పాల్గొన్న భక్తులు, మహిళలు

సికింద్రాబాద్, అక్టోబర్ 13: సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను పలువురు నాయకులు శనివారం రాత్రి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యేను సికింద్రాబాద్ మోండా మార్కెట్, టకారాబస్తీలోని ఆయన నివాసానికి నాయకులు తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో నాయకులు గరిగపాటి చంద్రశేఖర్, ప్రశాంత్‌గౌడ్, రాజేశ్, సంజయ్, వేణు, శేఖర్, రవి, బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌కాలనీ బంగారు మైసమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముగింపు సందర్భంగా శనివారం పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజేశ్, శివ, హరీశ్, చైర్మన్ గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, అధ్యక్షుడు బాల్ రెడ్డి, ధనశేఖర్, ప్రకాశ్, మన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి ప్రధాన కార్యదర్శి మేకల సారంగ పాణి, రాచమల్ల కృష్ణమూర్తి పాల్గొని దసరా శుభాకాంక్షలు తెలిపుకున్నారు. బీజేపీ నాయకులు సత్యనారాయణ శ్రీనివాసరావు, అరవింద్ కుమార్, సతీశ్, రాజు, నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### తుకారాంగేట్ లో

పహాడి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో రావణదహనం

అడ్డగుట్ట: తుకారాంగేట్ పహాడి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రావణాదహనాన్ని చూసేందుకు పలు ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇబ్బందులు తలెత్తకుండా తుకారాంగేట్ పోలీసులు, కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మిశ్రీనివాస్ దంపతులు, మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్‌కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు నక్క మధు, కాసుల సుదర్శన్ రెడ్డి, శ్రీరాములు, కృష్ణ, శివకుమార్, విజయ్‌కుమార్, రమేశ్‌బాబు, నర్సింగ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

చిక్కడపల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను దసరా సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివ ముదిరాజ్, ముఠా నరేశ్ ఎమ్మెల్యేను కలిసి శుభకాంక్షలు తెలిపారు. పార్టీ సీనియర్ నేత పాశం రవి ఆధ్వర్యంలో ముఠా జయసింహకు బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ నాయకులు రాకేశ్‌కుమార్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా. శ్రీనివాస్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

### న్యూ బోయిన్‌పల్లిలో

బొల్లారం: న్యూ బోయిన్‌పల్లిలోని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రావణ దహనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, శ్రీగణేశ్, ఎంఆర్ఎల్ ఐటీ అధినేత మర్రి లక్ష్మణ్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరయ్యారు. రాఘవరెడ్డి, వివిధ కాలనీ, బస్తీల నాయకులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నీహెచ్ మల్లారెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్



బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహను సన్మానిస్తున్న పాశం రవి, రాకేశ్

## భూలక్ష్మి ఆలయంలో రాముడి విల్లు ప్రదర్శన

ఉత్సవాల్లో పాల్గొన్న సినీ నటుడు సుమన్

బేగంపేట్: బేగంపేట్ భూలక్ష్మి ఆలయంలో అయోధ్య రాముడికి బహూకరించే విల్లును ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. దసరా నవరాత్రులను పురస్కరించుకొని తిరుమల బ్యాంకు వ్యవస్థాపకుడు నంగునూరి చంద్రశేఖర్ సహకారంతో ఆలయ ధర్మకర్త విశాల్ సుదం ధనస్సును ఆలయానికి తీసుకువచ్చారు. 13 కేజీల వెండి, ఒక కిలో బంగారంతో ధనస్సును చల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడికి బహూకరించనున్నారు. దసరా సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ధనస్సును భక్తులు సందర్శించుకున్నారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ నటుడు సుమన్, బేగంపేట్ ఇన్‌స్పెక్టర్ రామయ్య పాల్గొన్నారు.

**మారేడ్‌పల్లి:** శాసన మండలి ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారికి పుష్పగుచ్ఛం అందజేసిన శుభాకాంక్షలు తెలిపిన టీఎస్‌టీసీఎల్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గజ్జెల నాగేశ్, బీఆర్ఎస్ నాయకులు రావుల సతీశ్ తదితరులు

**చిక్కడపల్లి:** శాసనమండలి ప్రతిపక్షనేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని ఆదివారం బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాకేశ్‌కుమార్, శ్రీనివాస్‌గుప్తా, దీన్‌దయాళ్‌రెడ్డి, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, అరుణ్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ అలయ్-బలయ్

దసరా సమ్మేళనంలో పాల్గొన్న ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, నాయకులు

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 13: తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో 92వ దసరా సమ్మేళనం, అలయ్-బలయ్, సంఘ సంస్కర్త నవాడ ముత్తయ్య జయంతి ఆదివారం సికింద్రాబాద్‌లోని ముదిరాజ్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తయ్య చిత్రపటానికి నివాళిలర్పించారు. అనంతరం ముదిరాజ్ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ హాజరై మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐకమత్యం కోసం ఎన్నో ఏండ్ల క్రితమే ముత్తయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు గొడుగు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన దసరా సమ్మేళనంలో మహాసభ నాయకులు కాసాని విరేశ్, కాసాని సుధాకర్, నవాడ రాంమూర్తి, సదానంద్, ప్రకాశ్, చెన్నయ్య, శారద, దివాకర్, శ్రీనివాస్, శ్రీకాంత్, సురేందర్, చంద్రమౌళి, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

### అలయ్.. బలయ్‌కి నాయకులు

సికింద్రాబాద్: అలయ్.. బలయ్‌కి సికింద్రాబాద్ బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మి పార్టీలకు అతీతంగా నిర్వహించిన కార్యక్రమానికి నాయకులు మేకల సారంగపాణి, రవిప్రసాద్‌గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తి, నాగేశ్వర్‌రెడ్డి, జక్కనబోయిన సంపత్, దేశబోయిన రఘు, టీవీ కుమార్, పంపరి ఉపేందర్, సాయిప్రసాద్‌గౌడ్, అంబాల రాజేశ్వర్‌రావు, మేకల కీర్తి తరలివెళ్లారు.

బన్సీలాల్‌పేట్: ఎమ్మెల్యే తలసానిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు నాగభూషణం, కుశాల్, అబ్బాస్, గోవర్ధన్

సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మావుగౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు శివాముదిరాజ్, ముఠా నరేశ్

మధురానగర్‌కాలనీ బంగారు మైసమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

**మారేడ్‌పల్లి:** సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్, బీఆర్ఎస్ నాయకులు రావుల సతీశ్, శ్రీను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

**అమీర్‌పేట్:** దసరా ఉత్సవాల్లో భాగంగా బల్కంపేట ఎల్లమ్మ వారిని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. దేవాలయ ఈవో బొల్లంపల్లి కృష్ణ, చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్, ముఖ్యఅర్చకులు అనిల్‌కుమార్ తదితరులున్నారు.

**అమీర్‌పేట్:** హనుమాన్ ఆలయంలో శివ పార్వతుల కల్యాణం, కుమార సంభవం హరికథా గానాలు చేసిన కామధేను పురస్కార గ్రహీత అల్లం కనకదుర్గ భాగవతార్‌ను ఘనంగా సన్మానిస్తున్న ఆలయ ఈవో జయంతి, సూపరింటెండెంట్ మణి,

దసరా సందర్భంగా లాల్‌బజార్‌లో షిర్డీసాయి ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని మహంకాళి ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఎం.మురళీముదిరాజ్ ప్రారంభించారు. సి.లక్ష్మికాంత్ (టిల్లుభాయ్), టి.అచ్చిరావు, ఆర్.శ్రీనివాస్, ఆర్.లక్ష్మికాంత్, ప్రశాంత్‌కుమార్, పి.వెంకట్, డి.శ్రీకాంత్‌గౌడ్, డి.నగేశ్‌గౌడ్, ప్రవీణ్, బాబురావు, టి.నర్సయ్య, ఎస్.అభిషేశ్, ఎస్.ఐశ్వర్య, ఎస్.అంజన, కుందనిక, అనూష తదితరులు పాల్గొన్నారు. – బొల్లారం

## పీడీఎస్‌యూ మేఘ గర్జన జెండా ఆవిష్కరణ

పీడీఎస్‌యూ 50 వసంతాల మేఘ గర్జన జెండా ఆవిష్కరణ అనంతరం నినదిస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 13: పీడీఎస్‌యూ ఏర్పడి 50 ఏండ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా మేఘ గర్జన జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ ఓయూలో ప్రారంభమైన పీడీఎస్‌యూ దేశం నలుమూలలా విస్తరించిందన్నారు. ఉస్మానియా ధృవతారలు జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ రక్తతర్పణతో నిర్మాణమై, అనేకమంది అమరుల త్యాగాల తోవలో స్వర్ణోత్సవ సంబురాలు చేసుకుంటోందని అన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నేతలు వెంకట్‌రెడ్డి, గనిరాజు, నున్న అప్పారావు, రమణ, సరళ, విజయ్, అభిలాష్, సాంబ, రఫీ, కిరణ్‌కుమార్, సతీశ్, మిశ్రిన్ సుల్తానా, భానుప్రసాద్, సిద్ధు, రూపశంకర్, గణేశ్, ధరణి, సుమన్, సైదులు, రంజిత్, మహేశ్, శ్రీను, షహీద్ తదితరులు పాల్గొన్నారు.

**బేగంపేట్, అక్టోబర్ 13:** సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులోని సాయిబాబా ఆలయంలో 106వ మహా సమాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆలయంలో సాయిబాబాకు లక్ష పుష్పార్చన నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాకు పుష్పాలు సమర్పించారు.

### ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

చిక్కడపల్లి: ఆరోగ్యంపై శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. జవహర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కేఎం క్లినిక్ ను ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువ నేత ముఠా జయసింహతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వెరికోస్ వెయిన్స్ సర్జన్ డాక్టర్ అజయ్, యురాలజిస్ట్ డాక్టర్ జానకి, లక్ష్మినారాయణ, బీఆర్ఎస్ నాయకులు రాకేశ్, గజానంద్ పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 13: తార్నాక డివిజన్ షిర్డీ సాయిబాబా ఆలయంలో నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి ఆదివారం పాల్గొన్నారు.

## ఆచార్య కేసరి హనుమాన్ శతజయంతి

ఆచార్య కేసరి హనుమాన్ శతజయంతి కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు

బేగంపేట్ అక్టోబర్ 13: ఆచార్య కేసరి హనుమాన్ శతజయంతి ఆదివారం సికింద్రాబాద్ ప్యారడైజ్‌లోని హర్యానా భవన్‌లో నిర్వహించారు. చిన్మయ్ స్పిరిచువల్ సైన్స్ అకాడమీ, గాంధీయన్ స్కూల్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేశారు. చిన్మయ్ స్పిరిచువల్ సైన్స్ అకాడమీ సింఘాల్, డైరక్టర్ ఆచార్య సత్యమూర్తి, ప్రధాన కార్యదర్శి ఆనందప్రభు, ఇందిరరాణి పాల్గొన్నారు. డైరక్టర్ ఆచార్య సత్యమూర్తి మాట్లాడుతూ హనుమాన్ కేసరి గొప్పతనాన్ని ఆయన వివరించారు. ఆయన జీవిత చరిత్ర ఆధారంగా ప్రదర్శించిన బుర్రకథ ఆకట్టుకుంది. గాంధీయన్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

### అన్నదానం

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 13: పద్మారావునగర్‌లోని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అనాథలు, నిరాశ్రయులకు అన్నం ప్యాకెట్లను అందజేశారు. 262వ ఆదివారం నిర్వహించిన అన్నదానంలో ఫౌండేషన్ సభ్యులు కోమల్, అఖిల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

బీదలబస్తీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలో పాల్గొన్న బాల్‌రెడ్డి తదితరులు

సికింద్రాబాద్, అక్టోబర్ 13: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశేష పూజలు అందుకున్న దుర్గమ్మకు భక్తులు నీరాజనాలు పలికారు. దుర్గాదేవి ప్రతిమలతో నిర్వహించిన శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో సాగింది. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ట్యాంక్‌బండ్‌తో పాటు వివిధ ప్రాంతాలకు నిమజ్జనానికి తరలించారు.

చిలకలగూడ చింతబావి వద్ద ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారి పూజల్లో భక్తులు

## అమ్మవారి ముక్కు పుడక వేలం

అమ్మవారి ముక్కు పుడక వేలం పాటలో పాల్గొన్న స్థానికుడు మనోహర్‌రెడ్డి తదితరులు

సికింద్రాబాద్, అక్టోబర్ 13: సీతాఫల్ మండి డివిజన్ మేడిబావి ఆర్యసమాజ్ వద్ద గణేశ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి ముక్కు పుడక వేలం వేశారు. అదే ప్రాంతానికి చెందిన వి.మనోహర్‌రెడ్డి రూ.1,20,600కు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యుడు బేతాళ నరేశ్, మండప ఆర్గనైజర్ కళ్యాణ్, నాయకులు కొండల్ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

### ఎంబీఏ పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 13: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (డే) రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

### బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన అవసరం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 13: బ్రెస్ట్ క్యాన్సర్‌పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి గాధిరాజు అన్నారు. లాలాపేటలోని లోగోస్ గాస్పెల్ చర్చ్ ఆధ్వర్యంలో న్యూబర్గ్ డయాగ్నోసిస్ సౌజన్యంతో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్ అనేది ఆడవారిలో సాధారణంగా కనిపించే క్యాన్సర్ అని, మొదట్లో గుర్తిస్తే చికిత్సకు మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రతి మహిళ నెలకొకసారి స్వీయపరీక్ష చేసుకోవాలని కోరారు. 40 ఏళ్లు దాటిన తరువాత రెగ్యులర్‌గా మామోగ్రామ్ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

### కార్మికుల సంక్షేమంపై దృష్టిపెట్టాలి

చిక్కడపల్లి, అక్టోబర్ 13: పరిసరాల పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు విలువైనవని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని అన్నారు. జవహర్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్లో ఆదివారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో దసరా సందర్భంగా జీహెచ్ఎంసీ కార్మికులకు, ఏస్ ఎఫ్ఎలకు చీరలు, దుస్తులను పంపిణీ చేశారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయి చంద్, నాయకులు శ్రీకాంత్, ఉమేశ్, సత్తిరెడ్డి, ఆకుల సురేందర్, ప్రకాశ్‌యాదవ్, ఆనంద్‌రావు, అరుణ్‌కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.